సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

కులకచర్ల, జనవరి 13 : మండల పరిధిలోని గోరిగడ్డతండా గ్రామ పంచాయతీలో గ్రామానికి చెందిన విస్తావత్ దేవికి ప్రభుత్వం ద్వారా వచ్చిన రూ.20 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు రాంచందర్, లాలు, గోపాల్, జానీ, అంబి దాస్, బాలు, శంకర్, రవి, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

బంట్వారం, జనవరి 13: మండల కేంద్రానికి చెందిన మానెమ్మ కు రూ 60వేలు, యాచారం గ్రామానికి చెందిన పెంటయ్యకు రూ 60 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరుకాగా మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి సోమవారం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోచారం యాదగిరి, నాయకులు పోచారం వెంకటేశం, హరీశ్‌రెడ్డి, అలంపల్లి శ్రీనివాస్, వెంకటయ్య, దోరేటి సుధాకర్, సిద్దిరాములు, శంకర్, రాములు పాల్గొన్నారు

దోమ, జనవరి 13 : మండల పరిధిలోని అయినాపూర్ గ్రామానికి చెందిన మేకల శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ లో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. ఆయన వైద్య ఖర్చులకు అయిన రూ. 41 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును వికారాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నల్ల రాజుతో కలిసి గ్రామ నాయకుడు భాస్కర్‌గౌడ్ సోమవారం మేకల శ్రీనివాస్‌కు ఆయన ఇంటి దగ్గర అందజేవారు. కార్యక్రమంలో బోయిని రఘు, నల్ల సాయిలు, విజయ్‌భాస్కర్, అవుశని రాములు, బోయిని యాదయ్య, మేకల ఆనందం తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి క్రికెట్ పోటీలు ప్రారంభం

కులకచర్ల, జనవరి 13 : సంక్రాంతి సందర్భంగా చౌడాపూర్ మండల పరిధిలోని పుర్సంపల్లి గ్రామంలో క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. గ్రామ యువజన సంఘాలు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ పోటీలను గ్రామ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, ఎర్రం శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. యువత క్రీడారంగాల్లో రాణించాలని సూచించారు.

నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యంపై ఆబ్కారీ డేగ కన్ను

సిటీబ్యూరో, జనవరి 13 (నమస్తే తెలంగాణ): సంక్రాంతి పండుగ సందర్భంగా నగరంలో నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్(ఎన్‌డీపీఎల్)పై ఆబ్కారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు డేగ కన్ను పెట్టారు. గత కొన్ని రోజులుగా గోవా, హరియాణ, కర్ణాటక, తదితర ప్రాంతాల నుంచి నగరానికి పెద్ద ఎత్తున మద్యం సరఫరా అవుతున్న విషయం తెలిసిందే. దీనిపై నిఘా పెట్టిన అధికారులు తనిఖీలు ముమ్మరం చేసి.. ఇప్పటికే లక్షల రూపాయల విలువ చేసే ఎన్‌డీపీఎల్ మద్యంను పట్టుకున్నారు. అయితే సంక్రాంతి పండుగ నేపథ్యంలో పెద్ద ఎత్తున మద్యం వినియోగం జరుగుతుంది. దీనిని ఆసరాగా చేసుకుని మద్యం మాఫియాలు ఇతర ప్రాంతాలకు చెందిన ఎన్‌డీపీఎల్ మద్యంను నగరానికి సరఫరా చేసి ప్రభుత్వ ఖజానాకు గండికొట్టే ప్రయత్నం చేయకుండా పటిష్ట నిఘా పెట్టినట్లు ఆబ్కారీ అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా రైళ్లు, ఆర్‌టీసీ, ప్రైవేటు ట్రావెల్ బస్సులను విస్తృతంగా తనిఖీ చేస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా గ్రేటర్ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి యూనిట్లకు చెందిన అధికారులతోపాటు ఎస్‌టీఎఫ్, డీటీఎఫ్ బృందాలను రంగంలోకి దింపామని అధికారులు తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో 8 ప్రత్యేక బృందాలు విధులు నిర్వర్తిస్తున్నట్లు వివరించారు.

గేమ్ ఛేంజర్ పైరసీ అవుతుందంటూ సైబర్‌క్రైమ్‌లో ఫిర్యాదు

సిటీబ్యూరో, జనవరి 13 (నమస్తే తెలంగాణ): గేమ్ ఛేంజర్ మూవీని కొందరు పైరసీ చేస్తున్నారంటూ చిత్రం యూనిట్ సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ సినిమాకు సంబంధించిన కొన్ని సీన్‌లు కట్‌చేసి ఆయా లింక్‌లను సోషల్‌మీడియాలో పోస్టు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. శంకర్ దర్శకత్వం లో రామ్‌చరణ్ హిరోగా వచ్చిన గేమ్ ఛేంజర్ సినిమా ఈ నెల 10న విడుదలైన విషయం తెలిసిందే. ఈ సినిమాను పైరసీ చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేస్తున్నామని సైబర్‌క్రైమ్ ఏసీపీ శివమారుతీ తెలిపారు.

సంక్రాంతి సందడి..

వికారాబాద్, జనవరి 13: వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి సందడి కన్పిస్తున్నది. చిన్నారులు గాలిపటాలు ఎగరవేయడం, మహిళలు రంగు రంగుల ముగ్గులువేయడంతో ఎటూ చూసినా పండుగ వాతావరణం నెలకొన్నది. వికారాబాద్ జిల్లా కేంద్రంలో ప్రధాన రోడ్డు పక్కల గాలి పటాల దుకాణాలు వెలిశాయి. వివిధ రకాల గాలిపటాలు, పక్షుల ఆకారంలో ఉన్న గాలిపటాలు కొత్త రకం మార్కెట్‌లోకి వచ్చాయి. గాలి పటాలను కొనుగోలు చేసేందుకు చిన్నారులు, పెద్దలు ఆసక్తి చూపుతున్నారు. రూ.10 నుంచి రూ.80ల వరకు గాలిపటాల ధరలు ఉన్నాయి. అదే విధంగా ముగ్గులు వేసేందుకు అవసరమైన రంగులను మహిళలు కొనుగోలు చేస్తున్నారు. పట్టణ ప్రజలే కాకుండా చుట్టు పక్కల గ్రామాల ప్రజలు సైతం వికారాబాద్‌కు వచ్చి కొనుగోలు చేస్తున్నారు.

రైతులు సేంద్రియ పంటలపై
దృష్టి సారించాలి

కులకచర్ల, జనవరి 13 : పర్యావరణ పరిరక్షణకు రైతులు సేంద్రియ పంటలను పండించాలని ఆర్ఎస్ఎస్ అఖిల భారత కార్యకారిణి భాగయ్య అన్నారు. సంక్రాంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నేటి కాలంలో రసాయనిక పదార్థాలతో వ్యవసాయాన్ని చేయడం ద్వారా మానవమనుగడకు ముప్పువాటిల్లే పరిస్థితులు వస్తున్నాయన్నారు. అందువలన పర్యావరణ పరిరక్షణకు సేంద్రియ వ్యవసాయాన్ని చేసేందుకు రైతులను ప్రోత్సహించాలని సూచించారు. సేంద్రియ పద్ధతిలో వ్యవసాయాన్ని చేస్తూ తాండూరు జినుగుర్తిలో మొదటి ప్రయత్నాన్ని ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రయత్నం ప్రతి గ్రామానికి విస్తరించాలని సూచించారు. కార్యక్రమంలో సైంటిస్టు శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్‌రావు, ఆర్ఎస్ఎస్ ప్రముఖులు ఎల్లయ్య, రాజేశ్వర్, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

బండవెల్కిచర్లలో క్రీడాకారులకు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

కులకచర్ల, జనవరి 13: యువత క్రీడల్లో రాణించాలని డీసీసీ అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామంలో దివంగత శుక్లవర్ధన్‌రెడ్డి, దివంగత లక్ష్మారెడ్డిల స్మారకార్థం నిర్వహించిన 5వ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రథమ బహుమతి పొందిన జట్టుకు రూ. 25వేల నగదు బహుకరించారు. కార్యక్రమంలో పీఏఈసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటి చైర్మన్ బీఎస్ ఆంజనేయులు, పాంబండ దేవాలయ కమిటి చైర్మన్ మహిపాల్‌రెడ్డి, నాయకులు అంజిలయ్యగౌడ్, కర్రె భరత్‌కుమార్, గోవర్ధన్‌రెడ్డి, గోపాల్ నాయక్, ఆనందం, నిర్వాహకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు. కాగామండల పరిధిలోని రాంనగర్ గ్రామంలో తాలూకాస్థాయి కబడ్డీ టోర్నమెంటును ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. క్రీడాకారులను అభినందించారు. మొదటి బహుమతి పొందిన జట్టుకు రూ. పదివేలు అందజేశారు.కార్యక్రమంలో క్రీడాకారులు, గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

చిరుత కాదు ..జంగం పిల్లి

సీసీ పుటేజీ ఆధారంగా తేల్చిన అధికారులు

వ్యవసాయ యూనివర్సిటీ, జనవరి 13 : వారం రోజులుగా చిరుత సంచారం వార్తకు తెరపడింది. సోమవారం సీసీ పుటేజీ ఆధారంగా అది జంగం పిల్లిగా తేల్చేశారు. రాజేంద్రనగర్ ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వారం రోజులుగా చిరుత సంచరిస్తోందని సామాజిక మాధ్యమా ల్లో రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. దీంతో విశ్వవిద్యాలయం సెక్యూరిటీ సిబ్బంది , స్థానిక పోలీసులు, అటవీ శాఖ అధికారులు కలిసి విశ్వవిద్యాలయం ప్రాంగణంలో చిరుత ఆనవాల కోసం దాదాపు నాలుగు గంటల పాటు క్షుణ్ణంగా పరిశీలించినా ఎక్కడ కూడా పాదముద్రలు , ఇతర ఆనవాళ్లు లభ్యం కాలేదు. దీంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి.. పుటేజీలను పరిశీలించి.. అది జంగం పిల్లి అని తేల్చారని విశ్వవిద్యాలయం సెక్యూరిటీ ఆఫీసర్ డా. హుస్సేన్ తెలిపారు. ఇక సమీప ప్రజలు, విశ్వవిద్యాలయం విద్యార్థులు దిగులు చెందవద్దని , అవసరమైతే రాత్రి అంతా నిఘా , పర్యవేక్షణ ఏర్పాటు చేస్తామని అన్నారు. విద్యార్థులు రాత్రివేళలో రోడ్లపై తిరగవద్దని సూచించారు.

నిత్య పెండ్లి కొడుకు అరెస్ట్

నిందితుడు లక్ష్మణరావు

జవహర్‌నగర్, జనవరి 13: యువతులకు మాయమాటలతో వలవేస్తాడు.. ఆ తర్వాత ప్రేమిస్తున్నానని పెండ్లి చేసుకుంటాడు.. కొన్ని రోజుల తర్వా త దూరంగా ఉంటాడు. ఇలా మూడు పెండ్లిళ్లు చేసుకుని తప్పించుకుతిరుగుతున్న నిత్య పెండ్లి కొడుకును జవహర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేష న్, అంబేద్కర్‌నగర్ గబ్బిబాలిపేట్‌లో లక్ష్మణరావు(34) ఉంటూ.. ర్యాపిడో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. 2014లో బంధువుల అమ్మా యి అనూషనులో వివా హం చేసుకున్నాడు. ఆమెతో మనస్పర్థల కారణంగా దూ రంగా ఉంటున్నాడు. ఈ క్రమంలో బాలాజీనగర్‌కు చెందిన లీలావతి(25)ని ప్రేమిస్తున్నానని చెప్పి మెదక్ చర్చిలో 2021లో వివాహం చేసుకున్నాడు. లీలావతికి 2022లో గాంధీ దవాఖానలో బాబు పుట్టాడు. అప్పటి నుంచి తప్పించుకుని తిరుగుతున్నాడు. ఇటీవల లక్ష్మణరావు మల్కాజిగిరిలో ఉంటున్నాడని లీలావతి కుటుంబ సభ్యులు తెలుసుకుని నిలదీయగా... మరో మహిళ శబరిని వివాహం చేసుకున్నానని చెప్పాడు. దీంతో కంగుతిన్న లీలావతి..ఒకరికి తెలియకుండా మరొకరిని మోసం చేస్తూ ముగ్గురిని వివాహం చేసుకున్న లక్ష్మణరావుపై పోలీసులకు ఫిర్యా దు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. దర్యాప్తు చేపట్టి నిందితుడు లక్ష్మణరావును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

'లక్ష డప్పులు, వేయి గొంతులు' విజయవంతం చేయండి

కొడంగల్, జనవరి 13: ఫిబ్రవరి 7వ తేదీన చేపట్టే లక్ష డప్పులు, వేయి గొంతుల కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. మంగళవారం బొంరాస్‌పేట మండలంలోని రేగడిమైలారం, చౌదర్‌పల్లి, నాందార్‌పూర్, తుంకిమెట్ల గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించి లక్ష డప్పులు, వేయి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీలో ఉన్న 58 ఉప కులాల కోసం నడుస్తున్న ఈ పోరాటం న్యాయమైనదని, సుప్రీంకోర్లు ఇచ్చిన తీర్పును అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్ర మంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి అనిత, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం తాలూకా అధ్యక్షుడు రమేశ్‌బాబు, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ మెంబర్ కోస్గి దస్తప్పతో పాటు అంజిలప్ప, గోవర్ధన్, చంద్రప్ప, కృష్ణ, రాజేశ్, సాయిలు, పురుషోత్తం, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ విమర్శ సరికాదు

బడంగ్‌పేట, జనవరి 13 : సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ వెన్నెలను ఎమ్మార్పీఎస్ నాయకుడు మంద కృష్ణ విమర్శించడం మానుకోవాలని తెలంగాణ ఉద్యమ గాయకుడు నల్లమల్ల మురళి ఒక ప్రకటనలో హెచ్చరించారు. ప్రభుత్వం జారిచేసిన జీవోను సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ వెన్నెల ఇచ్చిన్నట్లుగా మంద కృష్ణ చిత్రీకరించడం విడ్డూరంగా ఉందన్నారు. సాంస్కృతిక సారథిలో పనిచేస్తున్న కళాకారులకు ప్రభుత్వ పథకాలు ,వాటిని అమలుచేసే విధానంపై ప్రజలకు వివరించడమే ఉద్యోగమన్న సం గతి మర్చిపోతే ఎలా అన్నారు. ఇక్కడి కళాకారులు ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలకు పాడకూడదన్న నిబంధనలు ఉన్నాయన్నారు. అలాంటి కళాకారులను తప్పుపడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వెన్నెలకు సంబంధం ఉండదన్న సంగతి మంద కృష్ణకు తెలియక పోవడం అవివేకమన్నారు.

గడ్డిఅన్నారం ట్రేడర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

ఎల్బీనగర్ : గడ్డిఅన్నారం డివిజన్ ట్రేడర్స్ అసోసియేషన్ 45వ వార్షికోత్సవం సందర్భంగా అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సలహాదారులుగా కృష్ణ ప్రసాద్, చక్రధర్‌రావు, నూతన అధ్యక్షుడిగా తులసి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మార్గం రమేశ్, కోశాధికారిగా వి. శ్రీనివాస్ బాబు, ఇద్దరు అడ్వైజర్లుగా, 16 మంది కార్యవర్గ సభ్యులు నియామకం అయ్యారు. ముఖ్యఅతిథిగా రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ట్రేడర్స్ అసోసియేషన్ సభ్యులు, పరిసర ప్రాంతాల వ్యాపారులు పాల్గొన్నారు.

భోగి రోజు విషాదం

విద్యుత్‌ఘాతానికి గురై డ్రైవర్ మృతి

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 13: భోగి పండుగ రోజు డీసీఎం డ్రైవర్ విద్యుత్‌ఘాతానికి గురై మృతి చెందాడు. ఈ సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రంలోని కేఎస్ఆర్‌టీసీ కాలనీకి చెందిన మిర్జా అసద్ బేగ్(54) డ్రైవర్. ఇతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సోమవారం ఉదయం డీసీఎం (టీఎస్09యూసీ1317)లో స్క్రాబ్‌ను తీసుకొని వచ్చాడు. కాటేదాన్ ప్రాంతంలోని ఓ పరిశ్రమలో అన్‌లోడ్ చేయాల్సి ఉండగా సదరు యజమాని కాసేపు ఆగాలని సూచించాడు. దీంతో కాటేదాన్ ప్రాం తంలోని రహదారి పక్కన డీసీఎంను పార్కు చేస్తున్నాడు. పక్కనే ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో డీసీఎం డోర్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాడు. భారీగా మంటలు చెలరేగడంతో అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తీ సుకువచ్చారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం



కొడంగల్, జనవరి 13: ధనుర్మాస ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించే శ్రీ గోదాదేవి, శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం సోమవారం స్థానిక శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరిగింది కల్యాణమహోత్సవంలో ఆలయ ధర్మకర్తలు అమ్మవారికి, స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించారు. కల్యాణ ఉత్సవంతో ఆలయ ప్రాంగణం గోవిందనామ స్మరణతో మార్మోగింది.

కులకచర్ల, జనవరి 13 : భోగి పండుగ సందర్భంగా మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ పరిధిలోని పాంబండ శ్రీరామలింగేశ్వర స్వామిని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు, పూజారులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు పీరంపల్లి రాజు, పూజారి పాండు శర్మ, దేవాలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరస్వామి గిరిప్రదక్షిణ

కులకచర్ల, జనవరి 13 : పౌర్ణమి సందర్భంగా మండల పరిధిలోని బండవెల్కిచర్ల పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి గిరిప్రదక్షిణ సోమవారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాల యంలో రామ లింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటి చైర్మన్ మహిపాల్‌రెడ్డి, దేవాలయ కమిటి సభ్యులు, గిరిప్రదక్షిణ నిర్వాహకులు నర్సింహారెడ్డితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కొడంగల్, జనవరి 13: మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో స్థానిక కేఎస్‌వీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నూతన క్యాలెండర్‌ను సంఘం నాయకులు ఆవిష్కరించారు. నియోజకవర్గ పరిధి మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్‌రావు, ప్రముఖ కవి అధ్యాత్మిక వేత్త భాస్కర యోగి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆనంద్‌కుమార్, ప్రకాశ్, నాగరాజు, సత్యనారాయణ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు పెద్ది పెంటయ్య, ఉపాధ్యక్షుడు వెంకటయ్య, మాజీ ఎంపీపీ దయాకర్‌రెడ్డితో పాటు చంద్రశేఖర్, మల్లయ్య, నర్సిరెడ్డి, ఓం ప్రకాశ్, రమేశ్, నరేశ్, శ్రీనివాస్‌రెడ్డి, అనంతప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న లీగల్ సెల్ కౌన్సిల్ సభ్యుడు గౌడ్‌పాషా

పరిగి, జనవరి 13 : పరిగి మండలం బర్కత్‌పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో న్యాయవాది లీగల్‌సెల్ కౌన్సెల్ గౌస్‌పాషా ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులకు ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. చట్టాలపై అవగాహన పెంచుకునేందుకు తమ వంతుగా ఉచిత న్యాయ సలహాలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రాంచందర్, గ్రామ పెద్దలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

నివాళి..

బడంగ్‌పేట: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడకు చెం దిన మేకల దేవేందర్ రెడ్డి మృతికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సోమవారం వారి నివాసానికి పోయి పార్థివదేహానికి నివాళులర్పించారు.